నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | డిసెంబర్ 16, 2024 | www.navatelangana.com

నేటి ప్రజావాణి రద్దు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్షల నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అధికారులు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్షల విధుల లో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేసినట్లు తెలిపారు . ప్రజలు ఈవిషయాన్ని గమనించి ఈ సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని సూచించారు.

రేపు చలో హైదరాబాద్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ , కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 17న (మంగళవారం)చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులు భారీ సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి ఎం వెంకటేష్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రధానంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.18 వేలు తక్షణమే ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు అమలు పరచాలని, అంతేక్రియలకు రూ.30,000 చెల్లించాలని, అధికారులు ప్రజా ప్రతినిధులు కార్మికులపై వేధింపులకు పాల్ప డుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అందరికీ ఐడెంటి కార్డులు, డ్రస్సులు సబ్బులు ,చెప్పులు తదితర సామాగ్రి అందించాలని, పెండింగ్లో ఉన్న మూడు, నాలుగు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి కేటగిరీలు వారిగా వారికి వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్లతో జరిగే చలో హైదరాబాదును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా కే.రవికుమార్,
ప్రధాన కార్యదర్శిగా ఎస్. వెంకటేష్





నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/మహబూబ్‌నగర్

ఆది శనివారాలలో, జడ్చర్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) మహబూబ్‌నగర్ జిల్లా 6 వ మహాసభలలో జిల్లా నూతన కమిటీని మహాసభకు హాజరైన ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కే రవికుమార్ (మహబూబ్‌నగర్ గ్రామీణ), ప్రధాన కార్యదర్శిగా ఎస్ వెంకటేష్ (అడ్డాకల్) ఉపాధ్యక్షులుగా పీ.ఉమాదేవి (సీసీ.కుంట), ఆర్.నరసింహులు (మిడ్జిల్) కోశాధికారిగా వి భాస్కర్ (మూసాపేట్) జిల్లా కార్యదర్శులుగా డీ.అజయ్(దేవరకద్ర), హేమంత్ కుమార్ (మహబూబ్‌నగర్ అర్బన్), మన్యం (జడ్చర్ల), కిష్ట్యానాయక్ (హన్వాడ), ఎస్. వెంకటయ్య (మహమ్మదాబాద్), సుదర్శన్(అడ్డాకల్), ఎం.వేణుగోపాల్ (దేవరకద్ర), జయంతి (మూసాపేట్), అర్చన (దేవరకద్ర), ఖాదరయ్య (భూత్పూర్) జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్‌లి గా శివరాజ్ (మూసాపేట్), ఆడిట్ కమిటీ సభ్యులుగా హనుమంతు నాయక్ (రాజాపూర్),కృష్ణయ్య (నవాబ్ పేట్), ఎం.శంకరయ్య సీసీ కుంటను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారులుగా రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీధర్ శర్మలు వ్యవహరించారు. పై వారితోపాటు జిల్లా అకాడమిక్ కమిటీ కన్వీనర్‌గా ఎం.రాములు (కోయిలకొండ), కో కన్వీనర్‌గా వీ.రాములు (అడ్డాకల్) సోషల్ మీడియా కమిటీలి కన్వీనర్ గా ఎస్.వెంకటయ్య (మిడ్జిల్), కోకన్వీనర్ గా జీ నరేష్ (జడ్చర్ల) సాంస్కృతిక కమిటీలి కన్వీనర్ గా ఇరువింటి వెంకటేశ్వర శర్మ (మహబూబ్నగర్ గ్రామీణ), కో కన్వీనర్‌గా కేతూరి నాగరత్నం (జడ్చర్ల), వీ.రాంబాబు (హన్వాడ)స్టడీ సర్కిల్ కమిటీ కన్వీనర్‌గా వేణుగోపాల్ వర్మ (నవాబ్ పేట్) యూటీఎఫ్ మాసపత్రిక కన్వీనర్‌గా శంకర్ నాయక్ (దేవరకద్ర), కో కన్వీనర్‌గా గంట శ్రీనివాస్ (గండీడ్),మహిళా సబ్ కమిటీ కన్వీనర్ గా ప్రభావతి (మిడ్జిల్), కో కన్వీనర్లుగా కనకమ్మ తిరుపతమ్మ లను ఎన్నుకున్నారు. జిల్లా 6 వ మహాసభలలో ఈ కుబేరులు పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బకాయిలను విడుదల చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం అమలుపరిచి వారు చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి ఉపవిద్యాధికారులు, ఎంఈఓ , డైట్, బీ ఈ డీ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, పీ ఆర్ సీ రిపోర్టును బహిర్గతపరిచి వేతన సవరణను అమలు పరచాలని, గురుకుల పాఠశాలల సమయాన్ని మార్పు చేసి ఉదయం 9 గంటల నుంచి నిర్వహించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వేతనాలను జీరో వన్ జీరో హెడ్ ద్వారా అందజేయాలని కోరుతూ పలు తీర్మానాలను ఆమోదించారు.

తుక్యాతండా గుడికి రెండు లక్షల విరాళం



నవతెలంగాణ - నవాబ్ పేట

మండల పరిధిలోని తుక్యాతండా ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం కోసం తాండా వాసులు కలిసి మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి తుక్యాతండా ఆంజనేయస్వామి అలయానికి నిధులు అడిగిన వెంటనే తనవంతు సహాయంగా రూ. 2,00,000లు ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భవిషత్తులో తండాకు గుడికి ఎలాంటి సహాయం కావాలన్నా తను ముందుండి చేయిస్తానని అన్నారు. దీనికి గాను తుక్యాతండా తరపున వచ్చిన పెద్దలు యువకులు అందరు ధన్యవాదములు మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యన్మంగండ్ల గ్రామపెద్దలు శేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, ఆలయ చేర్మెన్ రాంచందర్ నాయక్ , వైస్ చైర్మన్ వీ.శ్రీను నాయక్ , సంతోష్‌నాయక్, రామ్‌నాయక్, లక్ష్మణ్ నాయక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ - వనపర్తిరూరల్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు చేపట్టిన నిరసన దీక్ష శిబిరాన్ని ఆదివారం నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి వనపర్తి శాసనసభ్యులు తుడిమేగారెడ్డి సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గతంలో మీకు ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని నేడు ఆ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి మీకు న్యాయం చేసేది కూడా కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. గత ప్రభుత్వం ధర్నా చౌక్ లను ఎత్తివేసి ధర్నా చేసే వారిని అరెస్టులు చేసి నానా ఇబ్బందులకు గురి చేశారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ధర్నా చౌక్ ల వద్దకు వెళ్ళి వారి సమస్యను అడిగి తెలుసుకుంటుందని ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని అన్నారు. విధులను విస్మరించి ఇలా ధర్నాలు చేయడం ద్వారా ఉపయోగం లేదని, మన పిల్లలకు అందించే విద్యా బుద్ధులను అందించకుండా వాటిని నష్టపరిచిన వారవుతారని సమస్యల పరిష్కారానికి నేరుగా ధర్నాలు చేయడం మీలాంటి ఉపాధ్యాయులకు సరిపోదని మీ సమస్యలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. ఏదైనా ధర్నా చేపట్టే ముందు ప్రభుత్వానికి ముందస్తు సమాచారం అందించాలని గత పది సంవత్సరాల సమస్యలు పరిష్కరించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని నాటి మాదిరి నేడు ధర్నాలు చేయడం సబబు కాదని , వీలైనంత త్వరగా మీ సమస్యను పరిష్కరిస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - బాలానగర్



బాలానగర్ ఉమ్మడి మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కోపరేటివ్ బ్యాంకు ను జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి ప్రారంభించారు. 78 లక్షల వేగంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు ఆది వారం ఎమ్మెల్యే ప్రారంభించారు . ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నవీన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని బ్యాంకుల్లో మాదిరిగానే సహకార బ్యాంకులో కూడా రైతులకు నేరుగా అప్పులు ఇవ్వాలని సూచించారు ఎల్ ఎం బి అంజమోన్ బ్యాంక్ అనేవారు. నేడు ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు కొనసాగుతుంది సహకార బ్యాంకు ద్వారా రైతులకు రైతులకు అప్పులు ఇవ్వాలని కోరారు.

కొనసాగుతున్న.. గ్రూప్ - 2 పరీక్షలు

- **పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. ఆదివారం పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దేవరకద్ర మండలం చౌదరపల్లె లోని శ్రీ విశ్వేశ్వ రయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ,మహబూబ్ నగర్ పట్టణంలో మహబూబ్‌నగర్ హై స్కూల్,సంస్కార్ విద్యాలయ, బ్రైట్ గ్రామర్ స్కూల్,మధ్యాహ్నం సెషన్‌లో మహబూబ్ నగర్ పట్టణం తక్ష శిల హై స్కూల్,రైన్ బో స్కూల్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహి స్తున్న గ్రూప్ -2 పరీక్ష కేంద్రాలను. అనంతరం అధికా రులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడా లన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రా ల్లోకి సెల్ ఫోన్, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమ తించ కూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనం తరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓఎంఆర్)పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని, పరీక్ష ముగిసేంతవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆదివారం జరిగిన గ్రూప్-2 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలి టీస్ పరీక్షకు జిల్లాలోని 54 పరీక్ష కేంద్రాల్లోఅభ్యర్థులు పరీక్షలు రాశారని తెలిపారు.





పరీక్ష కేంద్ర వద్ద బందోబస్తును.. పరిశీలించిన డీఐజీ

గ్రూప్-2 పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను ఆదివారం జయప్రకాష్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా ఎస్పీడీ జానకితో కలిసి జోగులంబ జోన్-7 డిఐజి ఎస్ చౌహన్, పరిశీలించారు. పరీక్షల నిర్వహణను ప్రశాంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయడం కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు.డీ ఐజీ మాట్లాడుతూ...పరీక్షా కేంద్రాల వద్ద భద్రత కట్టుదిట్టంగా అమలు చేయడం. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ. అభ్యర్థులు అందరూ సకాలంలో కేంద్రానికి చేరుకునేందుకు ప్రత్యేక సహాయం. కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని విస్తృతంగా పోలీసులను బహూరించినట్లు తెలిపారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాయడానికి ఏర్పాట్లను సమీక్షించి, బందోబస్తు సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు చేశారు. అభ్యర్థుల సమయ పాలన, ప్రశాంత వాతావరణం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రెగ్నెట్ ఉన్న ఒక అభ్యర్థి పరీక్ష రాయడానికి రాగా గేటు దగ్గర నుంచి పరీక్షా హాలు వద్దకు దూరం ఉందని మానవతా దృక్పథం తో ఆమెను కారులో ఎక్కించి పంపించి మానవత్వం చా టుకున్నారు.డీఐజీ వెంట రూరల్ సీఐ గాంధీ నాయక్ ఉన్నారు.

పాలకులం కాదు.. సేవకులం

- **ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



మేము పాలకులం కాదు.. సేవకులం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ , కళాశాలలో జరిగిన శ్రమదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని, శ్రమదానం చేసి నాయకులను కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. పార పట్టి చేత్తను తొలగించారు. జేసీబీ నడిపి పనికిరాని చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న రాష్ట్ర వ్యాప్తంగా డైట్ నూతన మెనూ ఆవిష్కరణలో భాగంగా రామిరెడ్డి గూడెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ ,కళాశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీ కళాశాల మైదానంలో సాయంత్రం సమయంలో విష సర్పాలు, అడవి పందులు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, గత పది సంవత్సరాలుగా ఎవరికీ చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం జరగలేదని తమ దృష్టికి తెచ్చారని , దీంతో నాయకులు , కార్యకర్తలు అందరం కలిసి ఇక్కడ ఉన్న సీదును తొలగించేందుకు శ్రమదానం చేసినట్లు తెలిపారు. రాజకీయ నారకులంటే ప్రజలను ఇబ్బందులు పెట్టడం , వారి ఆస్తులు గుంజుకోవడం, భయ భ్రాంతులకు గురి చేయడం కాదని, మా నాయకుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్ర మాణ స్వీకారం చేసిన రోజే మేము నాయకులం కాదు.. సేవకులం అని ఉద్ఘాటించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని మొన్ననే మొదటి ప్రయత్నం గా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి నిధులు సేకరించి మహబూబ్ నగర్ బీఈడీ కళాశాలలో మరుగుదొడ్ల ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన చేసుకున్నట్లు చెప్పారు. ఆదివారం రామిరెడ్డి గూడెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ ,కళాశాల ప్రాంగణంలో చిన్నారులకు మంచి అహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తే వారు మంచిగా చదువు కొంటారని భావించి స్వచ్ఛందంగా కార్యక ర్తలు, నాయకులు వచ్చి ఈ గొప్ప కార్యక్రమంలో పాల్గొ న్నారని వారందరిని అభినందిస్తున్నానని అన్నారు. మహబూబ్ నగర్‌లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ, రాష్ట్రానికి ఉదాహరణ గా నిలుస్తుందని చెప్పారు. ప్రతి ఆదివారం ఏదో ఒక సామాజిక సేవ కార్యక్రమాలు మా నాయకులు, కార్యకర్తలు నిర్వహి స్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ప్రిన్సిపాల్ వాణిశ్రీ , కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్‌గా మహబూబ్ నగర్ : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



మునిసిపల్ కార్పొరేషన్‌గా మహబూబ్ నగర్ అప్ గ్రేడ్ కాబోతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత సంవత్సరం డిసెంబర్ 7 న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన రోజునే పాలకులం కాదు సేవకులం అని స్పష్టం చేశారని వారి మాటకు అనుగుణంగా మేము ఎమ్మెల్యేలుగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నామని , మా పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ పదవులలో ఉన్నవారు సైతం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నామని స్పష్టం చేశారు. సమస్యలు ఎక్కడ ఉన్న అక్కడ చేరుకొని, వాటి సమస్యల పరిష్కారానికి మేమంతా ఏకమై కృషి చేస్తా మని, అందులో భాగంగానే మొన్న ప్రభుత్వ బీఈడీ కళాశాల లో విద్యార్థులకు అత్యవసరమైన శౌచాలయాలను ఏర్పాటు చేయుటకు మా నాయకులు అందరం కలిసి ఫండ్ ఏర్పాటు చేసి నిర్మాణ ప్రక్రియ ప్రారంభించామని చెప్పారు. అలాగే నియోజకవర్గం లోని రామిరెడ్డి గూడెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల లో గత పది సంవత్సరాలుగా కళాశాల మైదానంలో పొదలు , పిచ్చి మొక్కలు తోటి అస్తవ్యస్తంగా ఉంటే కళాశాల ప్రిన్సిపాల్ ఆవేదన చెంది, గత పది సంవత్సరాలుగా ఎవరికి చెప్పినా, సమస్య తీరలేదు అని ఆవేదన తో మా దృష్టికి తెచ్చారని, 100 మంది కార్యకర్తలు, నాయ కులు, డ్రోజర్లు, జేసీబీలు పెట్టి, కళాశాల మైదానంలో శుభ్రం చేశామని తెలిపారు. రాజకీయం అంటే సేవ చేయడం, ప్రజల్లో మమేకమై వారి సమస్యల్ని పరిష్కరించడం అని నాడు మహాత్మా గాంధీ చెప్పారని, కానీ, గత పది సంవత్సరాలుగా భయపెట్టడం, భయభ్రాం తులకు గురిచేయడం, దౌర్జన్యం చేయడం, జరిగిం దని ఆరోపించారు. ప్రతి ఆదివారం తప్పనిసరిగా ఏదైనా ప్రభుత్వ కళాశాల, పాఠశాల, ఆఫీస్‌లలో మేము శ్రమదానం చేసి, వీలైనంత వరకు సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మహబూబ్ నగర్ పురపాలక పరిధిలోని అన్ని వార్డుల్లో మున్సిపల్ చైర్మన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్, ముడా చైర్మన్ లు తిరిగి ప్రజలనుంచి సమస్యలు తెలుసుకొంటారని, ముఖ్యమంత్రి మహబూబ్ నగర్ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ చేయుటకు విధివిధానాలను తయారు చేస్తున్నారని, మహబూబ్ నగర్ కార్పొరేషన్ గా మారితే అదనపు నిధులు వస్తాయని, కేంద్రం నుంచి నిధులు తెచ్చేందుకు బీజేపీ నాయకులను కూడా సంప్రదించి అధిక సంఖ్యలో నిధులు తెచ్చే ప్రయత్నం చేస్తానని చెప్పారు. నేను పట్టణం లోని చాలా మందిని కూడా సంప్రదించానని అన్నారు. నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత స్వేచ్ఛా వాతావరణంలో తొలిసారిగా అధికారులు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా వారి పనులు నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. వార్డులలో అభివృద్ధి పనులకు నిధులు కేటా యించడం జరిగిందని, గతంలో కంటే తక్కువ సమ యం లోనే సమావేశాలు నిర్వహించుకోవడం మహ బూబ్ నగర్‌కు శుభపరిణామం అన్నారు. మాటలు చెప్పడం కాదు.. చేతల్లో అభివృద్ధి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సీజె బెనహర్, ఫయాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ

నవాబ్‌పేట : నవాబుపేట్ మండలంలో వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు షూ పంపిణీ చేసేందుకు మాజీ డీసీసీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలు అయిన కారూర్, ఇప్పటూర్, చౌటపల్లి, గోవోనిపల్లి, చెన్నారెడ్డి పల్లి, మల్లారెడ్డి పల్లి,దొడ్డిపల్లి, కుచూర్, కాకర్లపహాడ్, సిద్ధోటం, ఇప్పానిబాయి, తీగలపల్లి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యా ర్థులకు షుస్ పంపిణీ ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతి నిధులు, శ్రేయోభి లా షులు, అనుబంధ ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల ప్రకారం .. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వీ.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పీ.రోహిత్ రెడ్డి, ఎస్. శ్రీశిక, ఎస్.జగన్నాథం , శివ శంకర్ రెడ్డి లతో కూడిన బృం దం జిల్లాలోని ఏనుగొండ గ్రామంలోని శ్రీ సంతోష్ ఫుడ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా , రూ. 60,500 విలువైన ఆహార పదార్థాలు (చిప్స్, నంకిన్స్, వేయించిన పల్లీలు, వేయించిన పెసరపప్పు, కారా మిక్స్చర్) ఫుడ్ సేఫ్టీ నిబంధనల ఉల్లంఘన కారణంగా సీజ్ చేసినట్లు వారు వెల్లడించారు. ఫుడ్ సేఫ్టీ ,ప్రమాణాల చట్టం, 2006 ప్రకారం ఎక్స్పైర్ అయిపోయిన లైసెన్సు నెంబర్‌ని పలు ఆహార పదార్థాలపై ముద్రించి విక్రయాలు కొనసాగిస్తున్నందునఅట్టి పదార్థాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు.

ప్యాకేజ్ ఆహార ఉత్పత్తులపై పదార్థాల జాబితా..

పోషక విలువలు తయారీ , గడువు తేదీలు, బ్యాచ్ నెంబర్, లేబులింగ్ వివరాలు . ప్రమాదకరమైనటువంటి యూరియా బ్యాగులలో పల్లీలు లాంటి ఆహార పదార్థాలను నిలువ చేసి ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగిస్తున్నందున అప్పటికప్పుడే వాటిని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. స్టోర్ రూమ్ లో నాసిరకమైన నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా లేని పిండి, ముడి ఆహార పదార్థాలు భారీగా ఉండడాన్ని గుర్తించి నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. కలుషితమైన పదార్థాలు రూ. 26,000 విలువైన రీ యూజ్డ్ ఆయిల్, ఫంగల్ ఇన్ఫెక్షన్ తో కూడిన ఆలుగడ్డలు ,పల్లీలు పదార్థాలను అప్పటికప్పుడే ధ్వంసం చేశామన్నారు .కృత్రిమమైన రంగు లు ఆహార పదార్థాలు వాడుతున్నట్లు గుర్తించి పలు అనుమానిత ఆహార పదార్థాలను శాంపిల్స్ తీసి ల్యాబ్ పంపించినట్లు తెలిపారు. అనంతరం పిస్తా హౌస్ పట్టణంలోని పెద్ద హోటల్ తని ఖీ చేశారు. ఈ పరిస్థితుల్లో, ఆహారం విక్రయించే వ్యాపారులు ప్రజలకు సుర క్షిత ఆహారం అందించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు నోటీసులు జారీ చేశారు.నిబంధనలు పాటించని, అనుమతులులేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వీ. జ్యోతిర్మయి తేల్చిచెప్పారు. ప్రజల ఆరోగ్యం రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. వ్యాపారులు నిబం ధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని హోటల్ యజమానులకు సూచించారు.

కోతులకు పండ్లు



నవతెలంగాణ - నవాబ్ పేట

మండల పరిధిలోని కాకర్ల పహాడ్ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయం వద్ద ఉన్న అడవిలో కోతులకు జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి పుట్టి ఆంజనేయులు కలిసి ఉదయం 7 గంటలకు వానర సమూహమునకు (కోతులకు) పండ్లు ఆహారంగా వేశారు. దీంతోపాటు ప్రతి ఆదివారం అంగడికి వచ్చే ప్రజలకు సంతలో ఉచిత భోజనం అందించి పేదల కడుపు నింపారు. నవాబుపేట కేంద్రానికి చెందిన ధర్మాపురం మంజులరామకృష్ణ గుప్తా ద్వితీయ పుత్రుడు మనోజ్ ,అర్చన ల వివాహము ఏ వి కన్వెన్షన్ హాల్ షాద్ నగర్ లో జరిగిన పెళ్లి కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెకె ట్రస్ట్ డైరెక్టర్ నవాబుపేట వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్ చారి, నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రఘువీర్ శర్మ నవాబుపేట బాలాజీ మార్కెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ప్రొద్దుటూరి నరసింహులు గుప్తా(దుబాయ్),నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రచార కార్యదర్శి నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు, ట్రస్ట్ కంప్యూటర్ ఆపరేటర్ దీపిక,ఆఫీస్ ఇంచార్జ్ నాగలింగం, ట్రస్ట్ ప్రచార కార్యదర్శులు రఘు,జోగు చందు, పసుపుల బసప్ప, కిష్టం పల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
సోమవారం | డిసెంబర్ 16, 2024 | www.navatelangana.com

విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ



నవతెలంగాణ- ఆత్మకూరు

వసతి గృహ విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆత్మకూరు పట్టణంలోని బీసీ వసతి గృహాన్ని ఆదివారం ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, మండల నాయకులు భాను, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

గన్ని బాగులు లేక నిలిచిన ధాన్యం కొనుగోలు

• రైతు సంఘం మండల కార్యదర్శి మైబుపాషా

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగులు లేకపోవడంతో ధాన్యం కొనుగోలు నిలిచిపోయాయని రైతు సంఘం మండల కార్యదర్శి ఎండీ. మైబుపాషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత మూడు రోజులు నుంచి గన్ని బ్యాగులు లేకపోవడంతో కొనుగోలు నిలిచిపోవడంతో రైతులు రైతులు రాత్రికి చలికి ఇబ్బందులు పడుతూ కల్లాల దగ్గర పడిగాపులు కాస్తున్నారన్నారు. మంచు కురియడంతో ఉదయం ధాన్యాన్ని ఆరబెట్టుతున్నారన్నారు. తేమ శాతం వచ్చినా కొనుగోలు చేయడం లేదని నిర్వాహకులను అడిగితే గన్ని బ్యాగుల కొరత వల్ల నిలిచిపోయిందంటున్నారు. ఈ విషయంపైఅధికారులకు దృష్టికి తీసుకెళ్లామన్నారు. జిల్లా అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రాలకు గన్ని బ్యాగు సరఫరా చేయాలని లేకుంటే రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
మట్టిలో మాణిక్యాలు

• ఎంపీ మల్లురవి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని వారిని అద్భుతంగా తీర్చిదిద్ది తెలంగాణలో భాగస్వాములను చేయడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను వారు సందర్శించి అక్కడి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య వ్యవస్థను పటిష్ఠ పరచడం ద్వారా విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాలని కృత నిశ్చయంతో ఈ ప్రభుత్వం ఉందని ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో సద్వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మీకు మంచి వసతులు కలిగిన భవనాలు ఉన్నాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు. ఎంపీ నిధుల మొత్తాన్ని గురుకుల, కస్తూర్బా గాంధీ పాఠశాలల మౌలిక సదుపాయాలు కల్పించడానికి కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ సభ్యుడు కపిలవాయి దిలీప్, మహబూబ్‌నగర్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ
బాధితులను ఆదుకుంటాం

• అర్హులకు స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు
• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు, వనపర్తి రహదారి విస్తరణలో భాగంగా ఇండ్లు, స్థలాలు కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం జూరాల కెనాల్ పక్కన తొలగిస్తున్న ఆక్రమణ స్థలలను ఎమ్మెల్యే అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోయిన ప్రజలకు నచ్చజెప్పి వారు కోరిక మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో పాటు పలువురు మంత్రు లతో సమావేశమై పెబ్బేరు పురపాలక కేంద్రంలోని సమస్యలపై చర్చించామన్నారు. దీంతో బాధితుల సమస్యలను పరిష్కరించాలని మంత్రులు కలెక్టర్‌కు సూచించారని దీంతో బాధితు కోరిక మేరకు కెనాల్ పక్కన ఉన్న జూరాల ఆఖరి స్థలంలో వారికి స్థలాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అర్హులకు ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు కూడా ఇస్తామన్నారు. వాటితో పాటు విస్తరణ పనుల్లో భాగంగా కరెంటు పోల్స్ సెట్టింగ్ కోసం రూ.23 లక్షలు కేటాయించామని, డ్రైనేజీల కోసం టాప్ ఫైడిసి నిధులు రెండు కోట్ల 80 లక్షలు గత ప్రభుత్వంలో మంజూరై తిరిగి వెనక్కి వెళ్ళగా వాటిని టెండర్లు పూర్తి చేశామన్నారు. త్వరలోనే కరెంటు పోల్స్ సెట్టింగ్ చేసి డ్రైనేజీ నిర్మాణాలను విస్తరణలో తొలగించాల్సిన ఇళ్ళను తొలగించి బీటీ రోడ్డు నిర్మాణాలు పూర్తిచేసి పట్టణ ప్రజల చిరకాల వాంఛ తీర్చుతామన్నారు. చేసే పనులన్నీ ప్రజలకు అంగీకారంతోనే న్యాయపరంగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు, ఇరిగేషన్ అధికారులు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, నాయకులు రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, బీరం రాజశేఖర్ రెడ్డి, రామన్ గౌడ్, అక్కమ్మ, యుగంధర్ రెడ్డి, శివ, వెంకటయ్య గౌడ్, వినయ్, రవీందర్ నాయుడు, ఎల్లారెడ్డి, నరసింహనాయుడు, వెంకట్రామిరెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఆదివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభా య్ పటేల్ ఆలోచనలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత దేశ ఐక్యమత్యానికి కృషి చేయాలని అన్నారు.

19న కబడ్డీ బాలబాలికల జట్ల ఎంపిక

నవతెలంగాణ- వీపనగండ్ల

వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల మైదానంలో ఈ నెల 19న కబడ్డీ జూనియర్స్ బాలబాలికల జట్ల ఎంపిక నిర్వహించనున్నట్లు వనపర్తి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.రాము, కార్యనిర్వాహక అధికారి ఎం.కురుమయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వనపర్తి జిల్లాలోని 20 సంవత్సరాల లోపు బాల బాలికలు ఎంపిక పోటీల్లో పాల్గొన్నాలని పేర్కొన్నారు. ఎంపికైన జట్టు మేడ్చల్‌లో ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు జరిగే జిల్లా సాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని, బాలుర జట్టు జనగామ జిల్లాలోని జనగామలో డిసెంబర్ 25 నుండి 30 తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. బాల బాలికలు తేదీ 12 – 12 –2005లో జన్మించిన వారై ఉండాలని, ఆసక్తి గల క్రీడాకారులు టెన్త్ క్లాస్ మెమో, ఆధార్ కార్డు జిరాక్స్‌తో హాజరుకావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం850016590 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

హామీ అమలు కోసం..
సమ్మె బాట



సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

• కేజీబీవీల్లో బోధనకు ఆటకం • దగ్గరకొస్తున్న వార్షిక పరీక్షలు • విద్యార్థుల ఆందోళన

వారంతా 20 సంవత్సరాలుగా విద్యాబోధన చేస్తున్నారు.. కానీ ఇప్పటి వరకు కనీస వేతనాలకు నోచుకోవడం లేదు.. స్వరాష్ట్రం సిద్ధిస్తే తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించారు... కాని గత పాలకులు పట్టించుకోలేదు.. దీంతో దీక్షకు దిగిన వారిని కలిసిన ప్రస్తుత ముఖ్యమంత్రి మా పార్టీ అధికారంలోకి వస్తే నెల రోజుల్లో రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకొని విజయోత్సవాలు నిర్వహించుకుంది .. కానీ ఇచ్చిన హామీ అమలు కాక పోవడంతో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఈ నెల 9వ తేదీ నుంచి సమ్మెబాట పట్టారు..

నవతెలంగాణ-వీపనగండ్ల

సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె బాట పట్టడంతో వార్షిక పరీక్షలు సమీపిస్తుండగా విద్యాబోధనకు అంటకం కలుగుతోందని కస్తూర్బా విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వనపర్తి జిల్లాలో 14 కస్తూర్బా గాంధీ పాఠశాలలు ఉండగా మొత్తం 2,800 మంది విద్యా ర్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఆయా పాఠశాలల్లో 280 మం ది సమగ్ర శిక్ష బోధకులు, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది 250 మంది కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్నారు. అందులో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, పీజీసీ ఆర్టీలు, సీఆర్‌టీలు, పీఈటీలు, క్రాప్ టీచర్లు, అకౌంటెంట్లు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు, వంట మనుషులు, వాచ్‌మెన్లు, స్వీపర్లు, స్కావెంజర్లు, ఎస్ఎంలు ఉన్నారు.

నెల రోజుల్లో జీవో జారీ చేస్తాం..

20 సంవత్సరాలుగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం అనేకసార్లు ఆందోళన చేపట్టినా స్వరా ష్ట్రాన్ని పదేళ్ల పాలించిన పాలకులు పట్టించు కోకపోవడంతో అసెంబ్లీ ఎన్నికల ముందు హనుమకొండలో దీక్ష చేపట్టారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శి మీ సమస్య అతి చిన్నదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెల రోజుల్లోనే జీవో జారీ చేసి రెగ్యులరైజేషన్ చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకొని విజ యోత్సవాలను నిర్వహించుకుంది. సీఎం రేవంత్ రెడ్డి దగ్గరే విద్యా శాఖ ఉండడంతో ఇచ్చిన హామీ అమలు చేయడంలో కాలయాపన చేయడం ఏంటని పలు సంఘా ల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

విద్యార్థుల ఆందోళన

కేజీబీవీలో విద్యార్థుల రక్షణ కోసం ఇద్దరు ముగ్గురు టీచింగ్ సిబ్బంది మినహా మిగిలిన వారంతా ఈ నెల 9వ తేదీ నుంచి జిల్లా కేంద్రంలో సమ్మెలో పాల్గొంటుం డడం తో బోధన నిలిచిపోయింది. ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. ఈ నెల చివరి నాటికి సిలబస్ పూర్తి చేయాల్సి ఉంది. అదే విధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఫిబ్రవరిలో ప్రయోగ పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా, మార్చిలో వార్షిక పరీక్షలు ఉండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం..

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తే ఆర్థిక భారం పడుతుందని ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోందని యూటీఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

20 ఏండ్లుగా పనిచేస్తున్నా



కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎస్ఓ గా 20 ఏళ్లుగా విద్యార్థులకు బోధన చేస్తున్నా రెగ్యులరైజ్ చేయడం లేదు. తక్షణమే పేస్కేల్ అమలు చేసి రెగ్యులరైజ్ చేయాలి.

–లోహిత, కేజీబీవీ ఎస్ఓ.

సంపూర్ణ మద్దతు



సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులరైజ్, పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న దీక్షలకు టీఎస్ యూటీఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుంది. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి.

-రవిప్రసాద్ గౌడ్,
టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

డిమాండ్లు

- సమగ్ర శిక్ష ఉద్యోగులందర్నీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలి
- అప్పటివరకు తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన పేస్కేలు ఇవ్వాలి.
- ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి.
- ఉద్యోగ విరమణ చేయనున్న, చేసిన ఎస్ఎస్ఏ ఉద్యోగులకు బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలి.
- ప్రభుత్వ, మరియు విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజీ కల్పించాలి.
- సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రీఎంగేజ్ విధానా న్ని తీసివేయాలి.
- మహిళా ఉద్యోగస్తులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలి.

రెగ్యులరైజ్ చేసేవరకు ఆందోళన కొనసాగిస్తాం



బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. ఎన్నికల ముందు వరంగల్లో చేపట్టిన ధర్నా వద్దకు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి వచ్చి మద్దతు తెలిపి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెల రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఏడాది అయిన రెగ్యులరైజ్ చేయడం లేదు. రెగ్యులరైజ్ చేసేవరకు ఆందోళన కొనసాగిస్తాం.

– చంద్రశేఖర్, టీసీసీయూఎస్ జిల్లా అధ్యక్షుడు

మొదటి రోజు ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్ష

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలో మొదటి రోజు ఆదివారం గ్రూప్ 2 పేపర్ 1, 2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు తెలిపారు. వనపర్తి పట్టణంలోని అనూస్ అకాడమీ స్కూల్లో నిర్వహిస్తున్నటువంటి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .అనంతరం కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి పరీక్షలను పర్యవేక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాల్లో 31 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 8,569 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 51.4 శాతం హాజరు శాతం నమోదు అయిందని, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 4381 మంది హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన తెలిపారు.



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు

పటిష్ట బందో బస్తు: ఎస్పీ గిరిధర్

గ్రూప్ 2 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఆదివారం ఆయన జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, పాఠ శాల, ప్రభుత్వ బాలుర డిగ్రీ మరియు పీజీ కళాశాల తదితర పరీక్ష కేంద్రాలను సందర్శించి అక్కడ బద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసు అధికా రులు, సిబ్బందికి అందరూ బాధ్యత గా పనిచేయలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరేవరకు అప్ర మత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . వనపర్తి జిల్లా లో మొత్తం 31 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బం దోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడ ఎలాం టి అవాంఛనీయ సంఘటన జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఆయన వెంట వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు ,సీసీఎస్ ఇన్స్పెక్టర్ రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, వనపర్తి సీఐ కృష్ణ, తదితరులు ఆయన వెంట ఉన్నారు.



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రావుల గారిధర్

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆదర్శ సురభి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులందరూ గ్రూప్ 2 పరీక్ష నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరూ ఫిర్యాదులు తీసుకొని కలెక్టరేట్‌కు రావొద్దని పేర్కొన్నారు.

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి



కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి మండలం అచ్యుతాపూర్ గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి ఇంట్లో ఆదివారం నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వనపర్తి మండలం చిట్యాల క్రాస్ రోడ్ వద్ద మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రావు నిర్మించిన డీఎస్ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ గట్టు యాదవ్, జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కే.మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్రావు, రఘువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్‌రావు, నాయకులు ఉస్మాన్, జాత్రు నాయక్, డేగ మహేశ్వర్ రెడ్డి, ధర్మానాయక్ రవి ప్రకాష్ రెడ్డి, మాధవరెడ్డి, నరేష్, శంకర్ నాయక్, తదితరులు ఉన్నారు.

ఖాళీలతో కష్టాలు

• అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలు లేక టీచర్ల అవస్థలు
• మూతపడ్డ రెండు కేంద్రాలు పట్టించుకోని పాలకులు, అధికారులు

నవతెలంగాణ- ఆత్మకూరు

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉండంతో ఇబ్బందులు పడుతున్నామని అంగన్‌వాడీ టీచర్లు వాపోతున్నారు. ఆత్మకూరు, అమరచింత మండలాల్లోని ఆత్మకూరు, తిప్పడంపల్లి సెక్టార్ పరిధిలో దాదాపు 10 ఖాళీలు, అమర చింత సెక్టార్ పరిధిలో 10 ఖాళీలు ఉన్నాయి. ఆత్మకూరు పట్టణంలో 2 కేంద్రాలకు ఆయా పోస్టులు, ఖానాపురం, తిప్పడంపల్లి గ్రామంలో రెండు, వీరరాఘవపురం, తూంపల్లి, మొట్లంపల్లి, రేచింతల, బాలకిష్టపురం, మొదలగు గ్రామాలలోని కేంద్రాలకు ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అమరచింత మండలంలోలి మండల పరిధిలోని అమరచింత పట్టణంలో ఒక కేంద్రానికి టీచర్ పోస్ట్, పిజెపి ,ఈర్లదిన్నె, గ్రామాలలోని కేంద్రాలకు టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే అమరచింత 7, 9 ,కేంద్రాలకు, సింగంపేట ,ఈర్లదిన్నె, పి,.నందిమల్ల 2, 3, కేంద్రాలకు, ధర్మపురం గ్రామాల కేంద్రాలకు ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలు ఎక్కువ వయస్సు ఉండడంతో ఇటీవల పదవీ విరమణ పొందారు.. వీరు లేకపోవడంతో కేంద్రాల నిర్వ హణ టీచర్లు ఒక్కరే చూసు కోవడం వల్ల తిప్పలు తప్ప డం లేదని అంగన్వాడీ టీచ ర్లు ఆవేదన వ్యక్తపరుస్తున్నా రు. ఇటు కేంద్రంలో వంట చేసుకోవాలి ప్రాజెక్టు పరిధిలోనీ సమావేశాలకు వెళ్లాలంటే కేంద్రంకు తాళం వేయవలసిన పరిస్థితి ఉందన్నారు. అదే విధంగా ఓటు నమోదు ప్రక్రియలు, బీఎల్ఓ విధులు చేయాలి, ఇలాంటి సమయంలో తీవ్ర అవస్థలు పడుతున్నట్లు అంగన్వాడీ టీచర్లు పేర్కొం టున్నారు. వెంటనే ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్, ఆయా పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నారు.



మూత పడ్డ అంగన్‌వాడీ కేంద్రం

ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేయాలి

2002లో ఈ ప్రాంతంలో ఏర్పడిన ఈ కేంద్రాలు ప్రారంభంలో ప్రజాప్రతినిధులకు సూచించిన వారికి నియామకాలు జరిగినవి. రాను రాను ప్రజాప్రతినిధులు రాజకీయ జోక్యం ఎక్కు వగా ఉండడంతో అధికారులకు తలనొప్పిగా మారడంతో నియామక ప్రక్రియను ఆన్లైన్ పద్ధతిలో మార్చడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ జిల్లాలోని ఖాళీలను గుర్తించి ఆన్లైన్ ప్రక్రియలో నియామకాలు కొనసాగిస్తారు. జిల్లాల వారీగా ప్రకటన విడుదల చేసి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారు, ఒక గ్రామం, ఒక కేంద్రానికి ఒక రిజర్వేషన్ ప్రక్రియ ఉంటుంది. ఆ గ్రామానికి ఆ రిజర్వేషన్ కలవారు ఆన్లైన్లో దరఖాస్తు చేస్తే దరఖాస్తు చేసుకున్న వారి వర్జినల్ ధ్రువపత్రాలను కలెక్టర్ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి దరఖాస్తు చేసుకున్న వారిలో ఎక్కువ విద్యార్హత, మా ర్కులు ఎక్కువ ఉంటే వారికి ప్రాధాన్యత ఇస్తారు. నియామక ప్రక్రియ ప్రస్తుతం ఈ విధానం కొనసాగుతున్నది. దీనిలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా అధికారులు చర్యలు తీసుకొని నియామకాలు చేపడతారు.

– శ్రీహరి, సీఐటీయూ జిల్లా నాయకుడు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
సోమవారం డిసెంబర్ 16, 2024 www.navatelangana.com

జిల్లాలో మొదటి రోజు గ్రూప్-2 పేపర్-1, 2 పరీక్షలు ప్రశాంతం

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షల్లో మొదటి రోజు ఆదివారం ఉదయం పేపర్-1, మధ్యాహ్నం పేపర్-2 నిర్వహించగా పరీక్షలు పకడ్బందీగా ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేసిన 32 పరీక్ష కేంద్రాలను అధికారులు సందర్శించి, గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా జరిగేలా పర్యవేక్షణ కొనసాగించారని తెలిపారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి పరీక్షలను అధికారులు పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 32 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 9731 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా పేపర్ -1 కు ఉదయం 4772 మంది హాజరయ్యారన్నారు. 4959 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని, 49శాతం హాజరు శాతం నమోదు అయినట్లు తెలిపారు. మధ్యాహ్నం జరిగిన రెండవ పేపరుకు 4755 మంది అభ్యర్థులు హాజరు కాగా 4976 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని వివరించారు. మొత్తంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన వధూవరులకు.. మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మున్సిపాలిటీ 4వ వార్డ్ కు చెందిన బిగులు లక్ష్మి ఆహ్వానం మేరకు కొల్లాపూర్ ఎస్ఎం ఫంక్షన్ హాల్‌లో వారి కుమారుడు చైతన్య కుమార్, చంద్రకళ వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రవికి వంగ రాజశేఖర్‌గౌడ్ పరామర్శ



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు బోయలపల్లి రవి తండ్రి బోగ్యం గోపాల్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు వంగ రాజశేఖర్ గౌడ్, కమలాకర్ రావు రవిని పరామర్శించి వారి తండ్రి బోగ్యం గోపాల్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దత్తాత్రేయ స్వామి జయంతి

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో శ్రీ సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో సాయి సచ్చిత నంద నిలయంలో దత్తాత్రేయ స్వామి జయంతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, దత్తాత్రేయ స్వామి అభిషేకం, దత్తాత్రేయ వ్రతం, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అమరవాది సుధాకర్ శెట్టి, గాయత్రి దంపతులు నిర్వహించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవ సమితి కన్వీనర్ రాఘవేంద్ర శర్మ, శ్రీను శెట్టి, యుగేందర్ రెడ్డి, నర్సయ్య చారి, పర్వత్ రెడ్డి, సురేష్ శెట్టి, రామకృష్ణ మూర్తి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నేతల అండ

- రేవల్లి మాజీ సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు



నవతెలంగాణ - ఊరుకొండ

అర్ధాంతరంగా అనారోగ్యంతో చెందిన వాయిదా కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ నేతలు అండగా ఉంటారని రేవల్లి మాజీ సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబ శివుడు అన్నారు. ఆదివారం ఊరుకొండ మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన బండారు లక్ష్మయ్య(55) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి చెందిన విషయం తెలిసిన గ్రామ సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు, బీఆర్ఎస్ నాయకులు కలిసి లక్ష్మయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రూ.2వేలు, బీఆర్ఎస్ నాయకులు బి.రమేష్ వెయ్యి రూపాయలు, మాజీ సర్పంచ్ పోలె వెంకటయ్య రూ.500, మాజీ సర్పంచ్ పి.గోవర్ధన్ రెడ్డి రూ.500, బత్తుల నరసింహ రూ.500, మాజీ వార్డు సభ్యులు తాడెం శివుడు రూ.500, వడ్ల సత్యం రూ.500 మొత్తం రూ.5500 ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు బి.నరసింహ, గ్రామ రైతు బంధు అధ్యక్షులు అబ్దుల్ రహమాన్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ నురద్దీన్, నాయకులు చుక్క పర్వతాలు, రమేష్, గజ్జల లింగం, కే.సత్యం, ఆర్.బంగారు పాల్గొన్నారు.

గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జమ్మి చెట్టు పూజ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని శమీ వృక్షం లేదా జమ్మి చెట్టు(శమీ వృక్షం)కి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. దసరా పండుగ రోజు ప్రత్యేక పూజలు చేసి జమ్మి చెట్టు ఆకులను ఒకరికి ఒకరు పంచుకొంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని జమ్మి వృక్షానికి భూమి పూజ చేశారు.

గతంలో ఉండేచెట్టు జమ్మి చెట్టు రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించడం వల్ల కొత్తగా ఈ జమ్మి చెట్టును ప్రారంభించినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణులు యు.నరసింహన్ శర్మ, విజయ్ కుమార్, స్థానిక మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండు నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, గ్రామ పెద్దలు సాయి ప్రకాష్ షేటు, రాగుల శ్రీనివాస్ రెడ్డి, అవగారి లక్ష్మయ్య, వెంకటయ్య గౌడ్, అవగారి కృష్ణయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నాయనోనిపల్లి మైసమ్మ దేవతకు పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని శివారులో వెలసిన మైసమ్మ దేవత జాతరకు ఈ ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి అదేవిధంగా నాగర్‌కర్నూల్, అచ్చంపేట, వనపర్తి, గద్వాల, కల్వకుర్తి, మహబూబ్‌నగర్, నుంచే కాక ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు, ఆత్మకూర్, కర్నూల్ జిల్లాల నుంచి కూడా మైసమ్మ దేవత దర్శనం కోసం వచ్చి భక్తులకు కొంగుబంగారంగా వెలిసినా మైసమ్మ దేవతకు మొక్కలు చెల్లించుకున్నారు. ఈ వారం హుండీ 96, 782 రూపాయలు ఆదాయం వచ్చిందని, దర్శనం కోసం వచ్చిన టికెట్ల ఆదాయం 52 వేల 350 రూపాయలు వచ్చిందని ఆలయ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, ఇన్చార్జి ఈవో రామశర్మల తెలిపారు.

జిల్లా ప్రకృతి వనరులు..

సమగ్ర అభివృద్ధికి వినియోగించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్
- విజయవంతమైన సీపీఐ(ఎం) మహాసభల ప్రతినిధుల సమావేశం
- అమరవీరులకు ఘనంగా నివాళులు



నవతెలంగాణ-అచ్చంపేట

జిల్లా ప్రకృతి వనరులను సమగ్ర అభివృద్ధికి వినియోగించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా మూడవ మహాసభల సందర్భంగా రెండవ రోజు అచ్చంపేటలో ప్రతినిధుల సమావేశం విజయవంతంగా జరిగింది. ముందుగా అమరవీరుల చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎం) పార్టీకి వారు చేసిన కృషిను సమావేశంలో చర్చించారు. సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రయ్య జండా ఆవిష్కరణ చేశారు. సంతాప సభ అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ మాట్లాడారు. జిల్లాలోని పకృతి వనరుల సంపదను జిల్లా అభివృద్ధికి వినియోగించే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, దిష్ నాయక్, శంకర్ నాయక్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలలో మల్టీ పర్పస్ ఉద్యోగుల సమస్యలపై రిపోర్టు అందజేత..

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో జరిగిన సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలో పెద్దకొత్తపల్లి మండలంలోని గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ ఉద్యోగుల వేతనాల గురించి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తల, గోదాములో పనిచేస్తున్న వర్కర్ల వేతనాల గురించి మండల సమస్యలపై మండల సీఐటీయూ మండల అధ్యక్షులు ఇంద్రగంటి బాలస్వామి సభలో రిపోర్టు ప్రవేశపెట్టారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేసి తమ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరినట్లుఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వాలు తమ సమస్యలను పరిష్కరించకుంటే సీఐటీయూ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని చేప ట్టడంలో వెనకాడమని, అందుకు సీపీఐ(ఎం) అండగా ఉండాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై గాని పేద ప్రజల సమస్యలు పరిష్కరించడంలో గాని కమ్యూనిస్టు పార్టీ అండదండలు తమకు అవసరమని ఆయన అన్నారు. పేద ప్రజలకు అండ కమ్యూనిస్టులేనని రాబోయే కాలంలో కమ్యూనిస్టులే కీలకపాత్ర వహిస్తారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.



క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రోత్సహించేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్టు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని తనని వాసంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఒలింపిక్ చీఫ్ ప్యాట్రన్‌తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుంచి రెండు రోజుల పాటు జరిగే తైక్వాండో టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులకు కావాల్సిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- సీపీఎస్ రద్దు చేయాలి
- 317 బాధితులకు న్యాయం చేయాలి
- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి
- సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక
- అధ్యక్షులుగా గోపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటప్ప ఎన్నిక



నవతెలంగాణ-షాద్‌నగర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. షాద్‌నగర్ పట్ట ణంలోని ఠాగూర్ హై స్కూల్ ఆడిటోరియంలో జరిగిన టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలు ఆదివారం ముగిశాయి. ఈ సమావేశానికి ఆయన ము ఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఎంతో మంది తల్లిదండ్రులు కూటికి లేకున్నా కార్పొరేట్ వ్యవస్థలో చదివించాలని తాపత్రయపడుతున్నారని అలాంటి విద్యా విధానాన్ని ప్రభుత్వాలు ప్రో త్సహించడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాబట్టి వెంటనే కార్పొరేట్ విద్యా విధానానికి స్వస్తి పలకాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనేక పాఠశాలల్లో మౌలిక వసతులు లేవన్నారు. తాగు నీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. వాటి పరి ష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ విద్యా విధానం కూడా కార్పొరేట్ విద్యా విధానానికి దీటుగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు.

పీఆర్సీ, పే స్కేల్ విడుదల చేయాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని, వాటిపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. 317 జీవో వలన ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. తమ సమస్యలు పరిష్కారించకుంటే భవిష్యత్‌లో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో.. మాజీ ఎమ్మెల్యే భీరం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం, రామాపురం గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభ స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వరస్వామి కరుణ కటాక్షాలు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పాడి పంటలతో సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని స్వామి వారిని కోరుకున్నానని తెలిపారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ యాంత్రిక జీవితానికి అలవాటుపడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవ మార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను ఖండించండి

- డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్



నవతెలంగాణ-తాడూర్

ఇటీవల సినీ నటుడు మోహన్ బాబు పాత్రికేయుడిపై దాడి చేస్తే తీవ్ర గాయాలై ఆస్పత్రి పాలైన సంఘటన చోటు చేసుకున్నది. ఇలాంటి ఘటనలు పలు సందర్భాలలో పలుచోట్ల పాత్రికేయులపై జరుగుతున్నాయి. జర్నలిస్టులపై దాడులను ఖండించాలని, తక్షణమే సినీ నటుడు మోహన్ బాబును అరెస్టు చేయాలని, పాత్రికేయులకు రక్షణ కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు. ఆదివారం తాడూరు మండల కేంద్రంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ దాడులు జరిగిన సందర్భంగా కంటి తుడుపు చర్యలు తప్ప కఠినంగా వ్యవహరించిన సందర్భాలు లేవు. ఫలితంగా జర్నలిస్టులకు రక్షణ కరువైంది పాత్రికేయులు ఏ సందర్భంగా అయన నిజా నిజాలను వెలుగులోకి తెచ్చే పనిలో ఉండి ప్రజలను చైతన్య పరుస్తున్నారు అలాంటి వృత్తి చేపట్టిన వారిపై రాజకీయ నాయకులు ప్రముఖులు దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. వీధిలో ఉన్న డాక్టర్స్ పై అసభ్యంగా మాట్లాడిన దురుసుగా ప్రవర్తించిన ఎలాంటి ఆటంకాలు కలిగించిన కఠిన చర్యలు తీసుకోవాలని చట్టం తెచ్చిన ప్రభుత్వం పాత్రికేయులు ప్రజా సమస్యలు వెలుగులోకి తెచ్చి ప్రజలు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఎన్నో ప్రజా సమస్యలను నిజా నిజాలను అవినీతి అక్రమాలను వెలుగులోకి తెస్తూ అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మేలు చేస్తున్న పాత్రికేయులపై దాడులు జరిగితే చర్యలు లేకపోవడం అరెస్టులు చేయకపోవడం దురదృష్టకరం అని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం జర్నలిస్టులకు రక్షణ చట్టం తీసుకురావాలని మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు లక్ష్మయ్య, శివుడు, కృష్ణయ్య, రాములు, నరసింహ పాల్గొన్నారు.

కార్ సర్వీసింగ్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం

- కారు దగ్ధం



నవతెలంగాణ-రాజేంద్రనగర్

కార్ సర్వీసింగ్ సెంటర్లో అగ్ని ప్రమాదం సంభవించి ఒక కారు పూర్తిగా కాలిపోయిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదర్‌గూ డలోని నెక్సస్ మోటర్ కార్ సర్వీసింగ్ సెంటర్‌లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో మంటలు వచ్చాయి. క్షణాల్లో మంటలు మొత్తం వ్యాపించాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమా చారం అందించారు. అందులో ఉన్న మూడు కార్లలో ఒక కారు పూర్తిగా కాలిపోగా.. మరో రెండు కార్లను స్థానికులు మంట ల్లో నుంచి బయటకు తీశారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్స్ సిబ్బంది సుమారు రెండు గంటలకు కష్టపడే మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొని వచ్చారు. ఈ ఘటన ఒక కారు పూర్తిగా కాలిపో యింది. ఈ ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూటా లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కళాకారులను ఆదరించండి

- మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు
- శిల్పారామంలో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ ప్రారంభం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

కళాకారులను ఆదరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా, నేషనల్ జ్యూట్ బోర్డు వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళాను హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి శిల్పారామం స్పెషల్



ఆఫీసర్ కిషన్ రావుతో కలిసి మేళాను ప్రారంభించారు. శిల్పారామంలో ఉన్న చేనేత కళాకారుల ఉత్పత్తులను సందర్శించారు. శిల్పారామం లోని బృందావనంను తిలకించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు రాష్ట్ర ప్రజలును అలరించడం కోసం 1994లో ప్రారంభించి, ఇప్పటికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి వచ్చిన చేనేత కళాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రాఫ్ట్ మేళను ప్రతీ సంవత్సరం డిసెంబర్ 15 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించుకుంటున్నమని చెప్పారు. ఈ క్రాఫ్ట్ మేళను గత 30 ఏండ్లుగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దేశ వ్యాప్తంగా 20 రాష్టాల నుంచి వచ్చిన చేనేత కళాకారులూ వారి ఉత్పత్తులను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. చేనేత ఉత్పత్తులకి సంబంధించి వంద స్టాల్స్, జ్యూట్ ఉత్పత్తులకు సంబంధించి 31 స్టాల్స్, శిల్పా రామం ఆధ్వర్యంలో చేనేత హస్తకళలు, వుడ్కార్వింగ్, టెర్రకోట మొదలైన ఉ త్పత్తులకు సంబంధించి 300 పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ మేళాలో గద్వాల్, పోచంపల్లి, మంగళగిరి, నారాయణపేట, కోట డోరియా, చెందేరి జాంధానీ, పైతాని, పటోళ్ల చీరలు, కాటన్ అద్దకం చీరలు, చెద్దర్లు, వరంగల్ కార్పెట్లు, పష్మీనా శాలువాలు , శ్రీకాళహస్తి చెక్క విగ్రహాలు, జ్యూట్ బ్యాగ్లు, మట్టి కుండలు, మొదలైనవి అమ్మకానికి ప్రదర్శించడం జరుగుతుంది. ఈసారి రాష్ట్ర కళాకారులే కాకుండా విదేశాలలో నుంచి భారతీయ కళలను నేర్చుకుంటున్న దుబాయ్, కెనడా, మొదలైన దేశాల నుంచి కళాకారులూ పాల్గొంటున్నారు. సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ వారు వివిధ రాష్ట్రాల నుంచి జానపద కళారూపాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. జంట నగరాల ప్రజలు అధిక సంఖ్యలో మేళను జయప్రదం చేయాలనీ కోరారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీవర్స్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ అరుణ్ కుమార్, శిల్పారామం జనరల్ మేనేజర్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి రద్దు : కలెక్టర్

నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట జిల్లాలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-2 పరీక్షల నేపథ్యంలో అధికారులందరు పరీక్ష విధులకు హాజరు కావడంతో ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్‌కు రాకూడదని విజ్ఞప్తి చేశారు.

కొనసాగుతున్న అంజన్న బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రీ వ్యాసరాయల మహర్షిచే ప్రతిష్టించిన పడమటి ఆంజనేయస్వామి దేవాలయం లో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నాలుగోరోజు పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు నరసింహ చారి జోషిచే స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణ, మహా మంగళ హారతితో పూజలు నిర్వహించారు. అనంతరం బురుజు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రవికుమార్ జోషి, వేణుగోపాల్ చారి, నవీన్, భీమ్ సేన్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దొరోళ్ళ కృష్ణయ్య, చాకలి వెంకటప్ప, రామచంద్రయ్య గౌడ్, మహేష్ గౌడ్, అరుణ, గోవింద్ రెడ్డి, రామాంజనేయులు, నిమ్మకాయల హనుమంతు, పోలీస్ హన్మి రెడ్డి, పార్లదత్తప్ప, నేరడుగోమ్ వెంకటయ్య, రాజా గౌడ్, సపటి చిన్న నరసింహ, మాదారం సూర్యకాంత్, శివారెడ్డి సూరి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

'అంబులెన్స్ సౌకర్యం కల్పించండి'

నవతెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలోని పీహెచ్‌సి ఆస్పత్రిలో అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందికరంగా మారిందని వివిధ గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు పులిమామిడి పీహెచ్‌సి ఆస్పత్రి పరిధిలో దాదాపు 14 గ్రామాలు ఉన్నాయని వాటి పరిధిలో ఐదు వైద్య సబ్ సెంటర్లు పనిచేస్తున్నాయి గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు పీహెచ్‌సిలో చికిత్స పొందుతున్న వారికి అత్యవసర సమయంలో మెరుగైన వైద్య సౌకర్యాలు కోసం అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందికరంగా మారినట్లు ప్రజలు పేర్కొంటున్నారు. సంవత్సరాల తరబడి అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో 108 వాహనం రాక కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొన్నదని లేక అత్యవసర సమయంలో ప్రైవేట్ వాహనాలను మాట్లాడుకుని వెళ్లే పరిస్థితి నెలకొన్నదని ప్రజలు పేర్కొంటున్నారు అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో అత్యవసర సమయంలో పులి మామిడి పీహెచ్‌సికి ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని మక్తల్ నియోజవర్గ శాసన సభ్యులు వాటి శ్రీహరిని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎస్ఎస్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

- తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్ దగ్గర సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె ఆదివారానికి నాలుగవ రోజుకు చేరింది. ఈ సమ్మెకు తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 17న తపస్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో లేవనెత్తుతామని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి తెలిపి ఎస్ఎస్ ఉద్యోగుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించమని తెలుపుతామని అన్నారు. తపస్ జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. జాక్ అధ్యక్షుడు ఎల్లాగౌడ్ మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగినిని రెగ్యులరైజ్ చేయాలని, అంత వరకు పే స్కేల్ అందించాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని, మహిళ ఉద్యోగులకు ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలన్నారు. ప్రతి ఉద్యోగికి రూ.10 లక్షల జీవిత భీమ, రూ.10 లక్షల ఆరోగ్య భీమ, పార్ట్ టైమ్ ఇన్ స్ట్రక్టర్‌లకు 12 నెలల జీతాలు చెల్లించి వారిని రెగ్యులర్ చేయాలని, పదవి విరమణ పొందే ఉద్యోగికి రూ.25 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని, మా ప్రధాన డిమాండ్లని గత రెండు దశాబ్దాలుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నామని ప్రభుత్వం మాపై దయ చూపించి మా డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

రైతాంగ ఉద్యమంపై..
మోడీ ప్రభుత్వ అణిచివేతను ఖండించండి

- ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



మక్తల్ : రైతాంగ ఉద్యమంపై మోడీ ప్రభుత్వ అణిచివేత, ఉక్కుపాదాన్ని ఖండించండని ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షుడు భగవంతు, ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన రైతాంగ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టంతో పాటు, ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం సేకరిస్తున్న వ్యవసాయ భూములకు 2013లో ఆమోదించిన చట్టం ప్రకారంగా న్యాయపరమైన నష్టపరి హారం ఇవ్వాలని డిమాండ్‌తో పాటు 11 అంశాలను పరిష్కరించాలని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రైతాంగం శాంతి యుతంగా పాదయాత్ర ప్రారంభించారు. కాలినడకన బయలుదేరిన రైతులను అవమాన పరుస్తూ, కించపరుస్తూ, అవహేళనగా దేశ రైతాంగ మనోభావాలు దెబ్బతినే విధంగా ఢిల్లీ, హర్యానా పోలీసులు వ్యవహరిస్తూ మీరు రైతులేనా రుజువు చేసుకోండని పోలీసులు అడ్డగించడం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) నారాయణపేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. రైతుల ఉద్యమానికి మోడీ సర్కార్ భయపడుతూ ఢిల్లీలో అడుగు పెట్టనీయటం లేదు. బీజేపీ పాలిత ప్రభుత్వాలు అన్నదాతల్ని అడ్డుకుంటున్నాయి. ఢిల్లీలో శాంతి భద్రతలు కేంద్రం చేతిలో ఉండటంతో కేంద్ర సర్కారు మరింతగా రెచ్చిపోతోంది. ఇటు శంభు సరిహద్దులోనూ, అటు యూపీలోనూ అన్నదాతలపై పాలకుల నిరంకుశత్వం, అరాచకం ఆగడం లేదు.తాజాగా శనివారం, ఆదివారం శంభు సరిహద్దు వద్దకు చేరిన రైతులపై హర్యానా సర్కార్ బరితెగించి ఢిల్లీ వైపు వెళ్లనీయకుండా రైతులపై టీఆర్ గ్యాస్, బాష్పవాయు గోళాలను ప్రయోగించింది. చార్జీలతో అన్నదాత వీపులపై లాటీల మోత మోగడం, అరుగాలం కష్టపడి దేశానికి ఆహార పంటలు పండించి కడుపు నింపుతున్న రైతన్నలకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ ఇస్తున్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ఇది అప్రజాస్వామిక చర్య అవుతుందన్నారు. ఢిల్లీలో అడుగడుగునా ముండ్ల కంచెలు, రోడ్లపై మేకులు, బారీకేడ్లతో దర్శనమిస్తున్నాయి.రైతులు శాంతియుతంగా తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తున్న రైతు సమస్యలను పరిష్కరించకుండా వారిపై కేసులు మోపడం, దేశానికి అన్నం పెట్టే రైతుపై మోడీ సర్కార్ విదేశ సైనికులపై చేసే దాడిని సైతం మర్పించే విధంగా ఉందని ఈ దాడిని ప్రజాస్వామీక వాదులంతా ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, వారు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల మరో ఢిల్లీ ఉద్యమాన్ని పునర్నిర్మిస్తామని హెచ్చరించారు.

కర్ణాటక నుంచి రాష్ట్రానికి తరలిస్తున్న ధాన్యం లారీలు సీజ్

నవతెలంగాణ-క్రిష్ణా



కర్ణాటక నుంచి ఎలాంటి ఆధారాలు లేకుండాగా రాష్ట్రానికి తరలిస్తున్న వరి ధాన్యం లారీలను సీజ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ గురురాజ రావు తెలిపారు. నారాయణపేట జిల్లా క్రిష్ణా మండల పరిధిలోని కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ఉన్న చేగుంట గ్రామం వద్ద జాతీయ రహదారి 150 పక్కన ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం రాత్రి 2:30గంటలకు రాష్ట్రంలోకి వస్తున్న 6 వరిధాన్యపు లారీలను అక్కడ ఉన్న చెక్‌పోస్ట్ అధికారులు తనిఖీలు చేసి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో కృష్ణ పోలీస్ స్టేషన్‌కు ధాన్యపు లారీలను తరలించి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ గురురాజ రావు ఆదివారం పరిశీలించగా 6 లారీలలో అందజుగా 2,430 బస్తాల ధాన్యం ఉన్నాయని ఈ వరిధాన్యానికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరిధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ వరి పండించిన రైతులకు ప్రకటించడంతో పక్క రాష్ట్రాల దళారులు రాష్ట్రంలోకి అక్రమంగా తరలిస్తున్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా రాష్ట్రంలోకి వస్తున్న వరిధాన్యపు లారీలను చెక్‌పోస్ట్ వద్ద అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వదులుతున్నారని, అక్రమంగా వస్తున్న లారీలపై కఠినంగా చర్యలు ఉంటాయని తెలిపారు.

ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో మంత్రి



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం భక్తుల ఆనందోత్సవాల మధ్య అంగరవై వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దర్శించుకున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన రథోత్సవ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరు కాగా, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే శ్రీహరి, ఎస్పీ యోగేష్ గౌతమ్ మంత్రికి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వం తరపున స్వామికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు 70ఏళ్ల చరిత్రలో పడమటి ఆంజనేయస్వామి ఉత్సవాల్లో క్యాబినెట్ హోదా గల మంత్రి పాల్గొనడం ఇది మొదటిసారి. ముందుగా అతి పురాతనమైన నల్లజానమ్మ అమ్మవారిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పడమటి ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద బ్రాహ్మణులు ఆలయ వంశపారం పర్య పూజారి ప్రాణేషాచారి ఆశీర్వాదాలు అందించారు. ఆమె వెంట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, బాలకిష్టా రెడ్డి పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే..

పడమటి ఆంజనేయస్వామి వారి జాతర రథోత్సవం పురస్కరించుకొని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సాంప్రదాయబద్ధ ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు అందుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు, పట్టణవాసులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం..

పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు మాజీ మార్కెట్ ఛైర్మెన్ నర్సింహ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రనేష్ చారి రామ్మోహన్ రెడ్డిని సన్మానించారు.

దేవాదాయ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలి

- రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



రాష్ట్రంలోని దేవాదాయ భూముల పరిరక్షణకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు రాష్ట్ర అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి, దేవుడి మాన్యాలపై ఎలాంటి శ్రద్ధ చూపలేదని, కానీ తమ ప్రభుత్వం ఆలయాలతో పాటు వాటికి భూములను కాపాడుకునేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతోందని ఆమె స్పష్టం చేశారు. ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత పాలకులు యాదాద్రి పేరిట యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిని అసంపూర్తిగా వదిలేసిందని ఎద్దేవా చేశారు. భక్తులకు సరియైన సౌకర్యాలు కల్పించలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టిందని, ఆలయంలో వృద్ధులు, పిల్లలు, వికలాంగులకు ప్రత్యేక దర్శనానికి అవకాశం కల్పిస్తోందన్నారు. లైన్లలో భక్తులు ఎండకు ఇబ్బంది పడకుండా నీడను కల్పించామన్నారు. ఇటీవలే సీఎం యాదగిరి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న సందర్భంగా ఆలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఒక యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయమే కాకుండా రాష్ట్రంలోని మిగతా దేవాలయలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకోసం దేవాలయాలకు సంబంధించి వృధాగా ఉన్న భూములను మహిళా సంఘాల సభ్యులకు లీజుకు ఇచ్చి వాటిలో సోలార్ ప్లాంట్లు, ఆయిల్ ఫామ్ సాగు చేయడంతో వచ్చే ఆదాయంతో దేవాలయాలను అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. ఇందుకోసం తాము ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి చర్చించినట్లు చెప్పారు. దేవాలయ భూములను ఆక్రమించుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, అలాంటివి ఏమైనా ఉంటే తమ డిపార్ట్‌మెంట్ దృష్టికి తీసుకువస్తే వాటిపై కమీషనర్లతో చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. దేవాలయాలకు సంబంధించిన వెండి, బంగారు ఆభరణాలను లాకర్లలో పెట్టకుండా ఆయా దేవాలయాలలో కొలువై ఉన్న దేవత మూర్తుల అలంకరణలకు ఆభరణాలను ఉపయోగించాలని అధికారులకు చెప్పడం జరిగిందని ఆమె తెలిపారు. ఏపీలోని తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రం తరహాలో మన యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తోందన్నారు. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పాలక మండలి నీ ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. మన రాష్ట్రానికి సంబంధించిన దేవాదాయ భూములు ఏపీలోనూ ఉన్నాయని, వాటి వివరాలు సేకరించి సమగ్ర నివేదిక ఇవ్వాలని దేవాదాయ శాఖకు చెందిన ఉన్నతాధికారులకు సూచించడం జరిగిందన్నారు. మక్తల్ ప్రాంతం అతి పురాతనమైన మందిరాలు, మఠాలకు నిలయమై ఉందని వాటిని అభివృద్ధికి నిధులు మంజూరు చేయమని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ప్రతిపాదనకు స్పందించిన మంత్రి క్రిష్ణా పుష్కరాలకు అవసరమైన నిధులతో పాటు ఈ ప్రాంతంలో ఉన్న దేవాలయాలకు సంబంధించిన అభివృద్ధి ప్రతిపాదనలతో సమగ్రమైన డీపీఆర్ (డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్) తయారు ఇస్తే సీఎం రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్ళి నిధులు మంజూరు చేయించి ఆ దేవాలయాలను అభివృద్ధిలోకి తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. 500ఏళ్ల చరిత్ర కలిగిన పడమటి ఆంజనేయస్వామినీ దర్శించుకునేందుకు తనను ఆహ్వానించినందుకు ఎమ్మెల్యే శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆసియా ఖండంలోనే పడమటి దిక్కున ఉన్న ఆంజనేయ స్వామి ప్రతిమను జాంబవంతుడు ప్రతిష్ఠించిన చరిత్ర ఈ ఆలయానికి ఉందని, లక్షలాది మంది భక్తులు అలాయన్ని సందర్శించి స్వామిని దర్శించుకుంటారని చెప్పారు. ఆలయంలో పై కప్పు లేదని ఆలయ అర్చకులకు అడిగితే పలుమార్లు పైకప్పు నిర్మించినా.. నిలవ లేదని, పై కప్పు లేకపోవడమే స్వామికి ఇష్టమేమో అని అర్చకులు చెప్పినట్లు ఆమె తెలిపారు. అలాగే స్వామి విగ్రహం కూడా పూర్తిగా నేలకు తాకడం లేదని గాలిలో ఉందనే విషయం తనను సంభ్రమాశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఇంతటి వింతలు విశేషాలు కలిగిన పడమటి ఆంజనేయస్వామిని దర్శించుకునే భాగ్యం కలగడం సంతోషంగా ఉందన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని అలయాలతో పాటు నదీ పరివాహక ప్రాంతాలలో వెలసిన ఆలయాలకు సంబందించిన భూముల నివేదిక ఇస్తే అభివృద్ధికి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. దేవాదాయశాఖ పరిధిలో వచ్చే ఆలయాలకు పాలక మండలి సభ్యుల పేర్లు పంపిస్తే పాలక మండలిలను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నియోజకవర్గంలోని అలయాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరికి ప్రతిపాదనలను మంత్రికి అందజేశారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, నాయకులు బాలకృష్ణారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, దేవాదాయ జిల్లా కమిషనర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షా కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను ఆదివారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. పట్టణంలోని వివిధ పాఠశాలల్లో కొనసాగుతున్న గ్రూప్-2 పరీక్షా సరళిని కలెక్టర్ పర్యవేక్షించారు.ఆయా కేంద్రాలలో పరీక్షకు ఎంతమంది అభ్యర్థులు హాజరయ్యారు? ఎంత మంది గైర్హాజరయ్యారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ గదులను, వైద్య, ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. శిశు మందిర్ పాఠశాల కేంద్రంలో ఓ అంధత్వ అభ్యర్థి సహాయకురాలి సహాయంతో పరీక్ష రాస్తుండటాన్ని కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓఎంఆర్) పత్రాలను ఎలా తీసుకెళ్తారని, రూట్ అధికారి ఎవరు అని ఆ



కేంద్ర అధికారిని అడిగి తెలుసుకున్నారు.

గ్రూప్-2 పరీక్షకు హాజరయిన అభ్యర్థుల వివరాలు..

నారాయణపేట జిల్లాలో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షకు 3,994 అభ్యర్థులకు గాను ఉదయం గ్రూప్-2 పరీక్షకు 2,052 హాజరు అయ్యారు. 1,942 అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు మొత్తం 3,994 అభ్యర్థులలో 2,046 మంది హాజరు అయ్యారు. 1,948 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్(144) అమలులో ఉన్నదని ఎస్పీ తెలిపారు. ఆదివారం గ్రూప్-2 రాత పరీక్షలు మొదటి రోజుకు సంబంధించి నారాయణపేట జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను, పోలీసుల బందోబస్తు ఏర్పాట్లను పరీక్ష సరళిని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని వివిధ పరీక్ష కేంద్రాలలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ బాధ్యతగా పని చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో మొత్తం 13 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

గ్రూప్-2 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ..

మొదటి రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను





డీఎస్పీ నల్లపు లింగయ్య పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్(144) అమల్లో ఉన్నందున ఎవరు గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ పోలీసులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించాలని సూచించారు.

శిథిలావస్థలో పశు వైద్యశాల

నవతెలంగాణ -ఊట్కూర్

మండలంలోని బిజ్వార్‌లో పశువైద్యశాల పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. రైతుల ఇక్కట్లను గుర్తించి తక్షణమే నూతన పశు వైద్యశాలను నిర్మించి ఇబ్బందులను తీర్చాలని సామాజిక కార్యకర్త మహేష్ గౌడ్ కోరారు. బిజ్వార్ పశువైద్యశాల పరిధిలోని బిజ్వార్‌తో పాటు కొత్తపల్లి, అవసలోనిపల్లి, పెద్దజట్రం గ్రామాల్లోని పశువులకు ఏమైనా వ్యాధులు సంక్రమిస్తే చికిత్స చేయడానికి సరైన సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పశు పోషణదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పశువులకు ఏమైనా జబ్బులు సంక్రమిస్తే పూర్తిగా శిథిలమైన భవనం ఆవరణలోనే ముళ్ళపొదలు, రాళ్ల మధ్య చికిత్సలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన భవనం నిర్మించి మెరుగైన చికిత్సలు అందించేందుకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.



ఓఎంఐఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన



నవతెలంగాణ-ఊట్కూర్

మక్తల్ పట్టణంలో జరుగుతున్న ఆంజనేయ స్వామి జాతరలో ఓఎంఐఎఫ్ సమస్త ఆధ్వర్యంలో జాతర క్యాంపు ఏర్పాటు చేసి జాతరలో జోగిని బసివిని, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలను నిర్మూలించాలని జాతరలో ఆదివారం అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగిందని నారాయణ తెలిపారు.

ఈ సందర్భంగా ఓఎంఐఎఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ హాజమ్మ, మండల కో-ఆర్డినేటర్ సంతప్ప, నరసింహులు, నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించాలని మూఢ నమ్మకాల పేరుతో వారిపై వివక్ష చూపరాధని ఆడపిల్లలను మంచిగా చదివించి సమాజంలో గుర్తింపు తెచ్చుకునే విధంగా మనం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ వాలెంటర్‌లు నీలమ్మ, సావిత్ర, అనసూయ, నరసమ్మ, వెంకటమ్మ జోగినిలు పద్మమ్మ, చింతమ్మ, రాములమ్మ, నారాయణమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించేందుకు..
ఆపరేషన్ థియేటర్

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కంటి ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కంటి ఆపరేషన్ థియేటర్‌ను గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి కలెక్టర్ బీ.ఎం సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆధునిక కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ సౌకర్యం లభించడం వల్ల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా, సమయం, ఖర్చు ఆదా అవుతుందని,కంటి సమస్యలకు సంబంధించిన సమస్యలను ఇక్కడే పరిష్కరించుకోవచ్చుని తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని విభాగాల వైద్యులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభం ద్వారా ప్రజలు స్థానికంగానే అత్యుత్తమ వైద్య సేవలు పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిడెంట్ వినోద్‌కుమార్, ఏఈరహీముద్దీన్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -2, పరీక్షల నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అధికారులు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ - 2, పరీక్షల విధులలో ఉన్నందున ఎవరూ అందుబాటులో ఉండరని, ప్రజలు ఇట్టి విష యాన్ని గమనించి ఈ సోమవారం నిర్వహించి ప్రజావాణికి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన పేర్కొన్నారు.

నూతన కోర్టు నిర్మాణానికి..
ఎమ్మెల్యే, కలెక్టర్‌ని కలిసిన న్యాయవాదులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఆదివారం న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి గద్వాలలో నూతన కోర్టు నిర్మాణం ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే తో కలిసి మాట్లాడి, వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బీ.ఎం సంతోష్‌నీ ఎమ్మెల్యే సమక్షంలో కలిశారు. నూతన కోర్టు నిర్మాణం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం న్యాయవాదులతో కలిసి ఎమ్మెల్యే అనంతపురం శివారులో స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

నార్సింగి ఏఎంసీ డైరెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-శంషాబాద్

నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా రెండోసారి ఎన్నికైన మండల పరిధిలోని పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనెగౌని శ్రీకాంత్‌గౌడ్‌ను ఆ పార్టీ నాయకులు మహమ్మద్ నసీరుద్దీన్, గుంటి ప్రవీన్ కుమార్, సీనియర్ పాత్రికేయులు మన్నే మధు మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ చురుకైన యువ నాయకుడు నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా రెండోసారి ఎన్నికల కావడం హర్షనీయమని అన్నారు. యువతకు సరైన ప్రోత్సాహం రాజకీయాలలో దక్కితే సమాజ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రైతులు రైతు సంక్షేమం కోసం శ్రీకాంత్‌గౌడ్ పాటుపడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోతావలి, మహమ్మద్ ఖాజా పాషా, నజీముద్దీన్, భీమ్‌రావు, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-షాద్‌నగర్ రూరల్

ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెంకన్నగూడ తండ గ్రామపంచాయతీలో తండ్రి జ్ఞాపకార్థం కొడుకు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఆదివారం వెంకన్నగూడ తండా లో డాక్టర్ ఆనంద్ నాయక్ సొంత నిధులతో తన తండ్రి కీర్తిశేషులు టీక్యా నాయక్ జ్ఞాపకర్థంగా గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభో త్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు.. డాక్టర్ ఆనంద్‌నాయక్ గ్రామస్తుల కోసం తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్‌అలీ ఖాన్, డైరెక్టర్ రవినాయక్, కాంగ్రెస్ పార్టీ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల్‌రాజ్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుప తిరెడ్డి, నాయకులు సురేష్, పాత్లావత్ సక్రూ నాయక్, సభావట్ భరత్‌నా యక్, పాత్లావత్ సేవ్యనాయక్, పి.శ్రీనునాయక్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం గట్టు,ధరూర్ మండలాల్లోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. గట్టు, ధరూర్ మండలానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు రూ.2 లక్షల 79 వేలు మంజూ రయ్యాయి. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ ఎంపీపీ విజయ్ , పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అంజనేయులు, నాయకులు శ్రీరాములు, సిద్ధిరామప్ప, ఆలీ, ఆనంద్ గౌడు, చంద్రశేఖర్ , కురుమన్న , రామాంజనేయులు దౌలన్న, వీరేష్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని జ్ఞాన ప్రభ జూనియర్ కళాశాల, నవోదయ మహిళా డిగ్రీ కళా శాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీని వాస రావుతో కలిసి కలెక్టర్ బీ. ఎం.సంతోష్ ఆదివారం ఆక స్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశి తంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటి స్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహి ంచాలని అన్నారు. జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పా ట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్ల కల్పించడం తో పాటు పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆదివారం ఉదయం సెషన్‌లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 8,722 మంది అభ్యర్థులకు గాను, ఉదయం సెషన్ లో 49.48 శాతం మధ్యాహ్నం సెక్షన్‌లో 49.04 శాతం అభ్యర్థులు హాజరై నట్లు తెలిపారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.





పరీక్ష కేంద్రాల వద్ద లగేజీ బాక్సులు ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు లగేజీ బాక్సులు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురవ పల్లయ్య డిమాండ్ చేశారు. గ్రూప్-2 అభ్యర్థులు ఎగ్జామ్స్ రాసే సెంటర్స్ వద్ద లగేజీ బ్యాగులకు సెక్షన్‌కు రూ.30, రూ.40, రూ.50 వరకు వసూలు చేయడం దారుణమన్నారు. గ్రూప్ -2 పరీక్ష కేంద్రాల దగ్గర వాచ్లకు, సెల్ ఫోన్లకు, బ్యాగులకు ప్రతి సెక్షన్కు రూ.50 చొప్పున నాలుగు సెక్షన్లకు రూ.200 వసూల్ చేయడం మంచిది కాదన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు మారు మూల గ్రామాల నుంచి చేరుకోవడమే కష్టంగా ఉన్నప్పటికీ అక్కడ ఎగ్జామ్ సెంటర్ నిర్వాహకులు దుర్మార్గంగా ఇదే అదునుగా చూసి సొమ్ము చేసుకోవడం దౌర్భాగ్య పరిస్థితి అని అన్నారు. ఎ ప్రకారం ఎక్సమ్ సెంటర్కు చేరుకున్న అభ్యర్థుల నుంచి లగేజీలకు రూ.50 వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఎగ్జామ్స్ సెంటర్ నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం లగేజ్ కి సంబంధించి బ్యాగులను ఉచితంగానే ఉంచుకోవాలని ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. గద్వాల జిల్లాలో 25 ఎగ్జామ్స్ సెంటర్‌లు ఉన్నాయని, 8722 మంది అభ్యర్థులు గ్రూప్-2 ఎగ్జామ్స్ రాస్తున్నారన్నారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలో కొన్నిచోట్ల పరీక్ష కేంద్రాల దగ్గర ఎగ్జామ్ రాస్తున్నా అభ్యర్థులను కలిసి అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్వీఎం ఎగ్జామ్ సెంటర్ అభ్యర్థులను అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి బాధను వ్యక్తం చేశారన్నారు. ఇక్కడ తమకు ప్రతి సెక్షన్ కు రూ.30 వసూలు చేస్తున్నారన్నారు. జిల్లా కేంద్రం లో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ , అన్ని ఎగ్జామ్ సెంటర్స్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని , తక్షణమే ఎగ్జామ్స్ సెంటర్స్ దగ్గర ఉచితంగా బ్యాగులు, సెల్ ఫోన్లు, వాచ్లు పెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని అన్నారు.



'చలో హైదరాబాద్'ను జయప్రదం చేయండి



నవ తెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని సోమవారం అత్యవసర సమావేశం జరుగుతున్న సందర్భంగా వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కళాకారులు గద్వాల ప్రాంతానికి తరలివచ్చి కార్యాచరణ పై నిర్వహించే కార్యక్రమానికి పెద్ద ఎత్తున కళాకారుల హాజరు కావాలని కళాకారుడు చరణ్ మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. అత్యవసర సమావేశం ముఖ్య ఉద్దేశం ఏమనగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ సాధించేందుకు మరో యుద్ధానికి మాదిగ పల్లెలో తమ డప్పులతో హైదరాబాదు నగరాన్ని ముట్ట డించాలని 1000 గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేం దుకు ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఏపూరి సోమన్న మాదిగ డాక్టర్ డప్పు స్వామి మాదిగ వారి చలో హైదరాబాద్ జనవరి 27న విజయవంతం చేయాలని మాదిగ కవులు , కళాకారులు , డప్పు కళాకారులు గద్వాల జిల్లాకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జి నీలహళ్లి చరణ్ మాదిగ, జీవన్ మాదిగ తిరుమలేష్ మాదిగ, గట్టు నరసింహ మాదిగ, రంగస్వామి మాదిగ , షూటింగ్ ఆంజనేయులు మాదిగ, కృష్ణా మాదిగ వారి మిత్రబృందం పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ బీఎస్పీ నేతల అరెస్టు అప్రజస్వామికం

- ప్రశ్నించిన నేతలను నిర్బంధిస్తున్న కాంగ్రెస్ నియంతృ పోకడలకు పరాకాష్ట
- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఏ. రాంబాబు, ఉపాధ్యక్షులు గద్దెపాగమణికుమార్



నవతెలంగాణ - ఇటిక్యాల/ధరూర్

తమకు న్యాయం చేయాలని శాంతియుతంగా పోరాటం చేసిన నాగర్ కర్నూల్ బహుజన్ సమాజ్ పార్టీ నేతలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు గద్దెపాగ మణి కుమార్ అన్నారు. ఆదివారం వారు ఇటిక్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో , ధరూర్ మండలంలోని దోర్నాల గ్రామంలో స్థానిక ప్రజలతో కలిసి మాట్లాడారు. తాండూరు మండలం ఇంద్రకల్ గ్రామానికి చెందిన జ్యోతి వైద్యం వికటించి మృతి చెందడంతో కుటుంబ సభ్యు లతో కలిసి న్యాయం చేయాలని ప్రశ్నించిన బీఎస్పీ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులచే అరెస్టు చేయించి పోలీస్‌స్టేషన్‌ను తరలించడం అప్రజాస్వామికం అన్నారు. శాంతియుతంగా పోరాటం చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సాధారణ జలుబుతో చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని పుల్లారెడ్డి ఆసుపత్రికి వచ్చిన జ్యోతి.. డాక్టర్లు ఇచ్చిన మందులను వేసుకొని అస్వస్థతకు గురై మృతి చెందడంతో ఆందోళన చేస్తున్న బంధువులకు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ క్రమంలో బంధువుల తరఫున మృతురాల కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని పోరాడుతున్న బీఎస్పీ నాయకులను రాష్ట్ర ప్రభుత్వము పోలీసులచే అప్రజాస్వామికంగా అరెస్టు చేయించిందన్నారు. న్యాయం చేయాలని పోరాడుతున్న వారిని అరెస్టు చేయించడం ఎంతవరకు సమంజసం అని సందర్భంగా ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరంకుశ, నియంతృత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని అన్నారు. ప్రశ్నిస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులచే అణచి వేయడానికి కుట్ర పన్నుతుందన్నారు. రాష్ట్రంలో నియంతృత పోకడలు పరాకాష్టకు చేరుకున్నాయని అన్నారు. కార్యక్రమంలో లాజర్, నరసింహ, బతుకన్న తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ ప్రభుత్వాల భిక్ష కాదు..
పెన్షనర్లు పోరాడి సాధించుకున్న హక్కు

- పెన్షనర్ల సంఘం నాయకులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పెన్షన్ ప్రభుత్వాల భిక్ష కాదు..పెన్షనర్లు పోరాడి సాధించుకున్న హక్కు అని , సమస్యలను సాధించుకోవడానికి ఉద్యమ నిర్మాణాలకు, సమైక్య ఉద్యమాలకు సంసిద్ధులం అవుదామని ప్రతిజ్ఞ పూనుదామని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గద్వాల జిల్లా అధ్యక్షులు ఎండీ. అబ్దుల్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ. ఇక్బాల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. ఏలీయా, ఎండీ. దస్తగిరి ఒక సంయుక్త ప్రకటనలో జిల్లా పెన్షనర్లకు విజ్ఞప్తి చేశారు. జాతీయ పెన్షనర్ల సంఘం నాయకుడు ధరమ్ స్వ రూప్ నకారా (డీ. ఎస్. నకారా) నాయకత్వంలో ఉద్యోగుల సేవలు పొంది ప దవీ విరమణ పొందిన పెన్షనర్ల సమస్యలను గాలికొదిలేసి తీరొక్క బాధలకు గురి చేస్తున్న నీతిబాహ్య ప్రభుత్వాలను బోనెక్కించి పెన్షన్ భిక్ష కాదని, ఉద్యో గుల హక్కు అని సుప్రీం కోర్టు ద్వారా, 1982 డిసెంబర్ 17 న, ఉత్తర్వులు వెలువరింపజేసిన విరోచిత చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని దేశ మంతటా రేపు జాతీయ పెన్షనర్ల దినోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు పెన్షనర్లకు సంబంధించిన ఏ ఒక్క చిన్న సమస్యనూ పరిష్కరి ంచకుండా మానసిక వేదనకు గురించేస్తున్నాయన్న సత్యాన్ని లోకానికి చాటి ప్రభుత్వాల దివాలాకోరు తనాన్ని బట్టబయలు చేయడానికీ, ప్రభుత్వాల మెడలు వంచి పెండింగ్ డీ ఏ ల మంజూరూ, స్పెషల్ టీచర్ల సర్వీస్ గుర్తింపూ, పీ ఆర్సీ మంజూరూ, నగదు రహిత వైద్య చికిత్స తదితర దశాబ్దాల పెండింగ్ సమస్యలు పరిష్కరించకుండా కల్లబొల్లి కబుర్లతో కాల యాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ జేఏసీ నాయకత్వంలో తాము సమర్పించిన పెన్ష నర్ల న్యాయమైన సమస్యల్ని పరిష్కరించాలనీ, మొండి వైఖరి వీడకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతి పడుతుందనీ , మాయ హామీలతో రాష్ట్ర ప్రభుత్వ పాలనను చేజిక్కించుకున్న అధికార కాంగ్రెస్ పాల కుల్ని హెచ్చరించారు. ఇది సంబరాల, సన్మానాల సందర్భంకాదననీ, పెన్షన్ ప్రభుత్వాలు విదిల్చే భిక్ష కాదనీ, కాల యాపన చేస్తూ కాలం గడిపితే కుదరదనీ, మోసకారి నాయకుల, సంఘాల ప్రలోభాల్లో చిక్కకుండా సమైక్య ఉద్యమాలకు సిద్ధమవుదామని పిలుపునిచ్చారు.

అభ్యర్థులకు హార్దిక శుభాకాంక్షలు



నవతెలంగాణ - ఇటిక్యాల

ఎర్రవల్లి మండలం కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోమనాద్రి పోతురాజు ఆదివారం జరిగే గ్రూప్- 2 పరీక్షలు రాస్తున్న అందరికీ శుభాకాంక్షలు చెప్తూ ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న మీ కలల భవిష్యత్తు మీ ముందు ఉంది. ఎంతో కష్టపడి చదివి పరీక్ష రాయ బోతున్న అభ్యర్థులు త్వరగా పరీక్ష కేంద్రం చేరుకొని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మీరు అనుకున్న ఉద్యోగాలను సాధిం చాలని, మీరు అనుకున్న భావిషత్‌ని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ శుభాకాంక్షలు చెప్పారు.

అంతర్జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న నడికూడ రఘునాథ్‌యాదవ్



నవతెలంగాణ-షాద్‌నగర్ రూరల్

అంతర్జాతీయ సేవారత్న అవార్డును షాద్ నగర్ పట్టణానికి చెందిన నడికూడ రఘునాథ్‌యాదవ్ అందుకున్నారు. ఆదివారం ఢిల్లీలో బహుజన సాహిత్య అకాడ మీ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సదస్సులో వివి ధ రాష్ట్రాల నుంచి అంతర్జాతీయ సేవారత్న అవార్డులకు ఎంపికైన వారికి ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్‌యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి సదస్సుకు హాజరై అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌యాదవ్‌ను ఈ అత్యున్నత స్థాయి అవార్డుకు ఎంపిక చేసినట్టు తెలిపారు. బహుజ నులకు నిరంతరం సేవలందిస్తూ, ఆదర్శవంతంగా మెలిగే వారికి రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో గుర్తించి వారికి అవార్డుకు ఎంపిక చేసి వారి సేవలను ముమ్మం దు మరెన్నో రకాలుగా విస్తరింప చేయడానికి, వారిని ప్రోత్సహించడమే అవార్డుల ముఖ్య ఉద్దేశమని బహుజన సాహిత్య అకాడమీ నిర్వాహకులు తెలిపారు. అంతర్జాతీ య సేవారత్న అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉం దని అవార్డు గ్రహీత అన్నారు. ఇంతటి స్థాయిలో తనకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ శక్తి మేరకు సామాజిక సేవా కార్య క్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఇతరులకు తోడ్ప డటం మన బాధ్యత అని గుర్తుంచుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతం, ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు మన్వీర్‌సింగ్ పర్చల, తదితరులు పాల్గొన్నారు.